# ఉద్వేగాలు ఉత్పన్నం.. నైతిక వికాసం ప్రారంభం



టెట్ ప్రత్యేకం
సైకాలజీ

### బాల్యదశ

- బాల్యదశ ముఖ్యంగా రెండు దశలుగా విభజించవచ్చు. అవి
  ఎ) పూర్వ బాల్యదశ
  బి) ఉత్తర బాల్యదశ

**పూర్వబాల్యదశ (Early Childhood)**

- ఈ దశ 2 నుంచి 5/6 సంవత్సరాల వరకు ఉంటుంది.
- ఈ దశను పూర్వ పాఠశాల దశ పూర్వ ముఠా దశ, ప్రశ్నించే వయస్సు దశ అని అంటారు.
- ఈ దశనే విజ్ఞాన తృష్ణగల దశ, అన్వేషించే వయస్సు గల దశ అని కూడా అంటారు.
- ఈ దశలో శాశ్వత దంతాలు ఏర్పడతాయి.
- Child is the father of man – షేక్స్పియర్

**ఎ) శారీరక వికాసం**

- శారీరక వికాసం శైశవ దశలోవలే వేగంగా జరగక నిదానంగా జరుగుతుంది.
- సగటున సంవత్సరానికి 3 అంగుళాల పొడవు, 2 కేజీల బరువు పెరుగుతారు.
- లావుగా, బలిష్టంగా, బలహీనంగా ఉండే లక్షణాలున్న పిల్లలు ఈ దశలో ఉంటారు.
- ఈ దశ ప్రారంభంలో చివరి 4 పాల దంతాలు వస్తాయి.
- ఈ దశలో చివరిలో పాల దంతాలు ఊడి పోవడం ప్రారంభమై వాటిస్థానంలో శాశ్వత దంతాలు రావడం ప్రారంభమవుతుంది.
- శరీరాన్ని ఎటువైపైనా వంచగలరు. కాబట్టి చలన నైపుణ్యాలకు అనువైన దశ
- ఈ దశ చివరికి బొమ్మలు గీయడం, రాయడం వంటి సూక్ష్మ నైపుణ్యాలు, కుంటడం, స్కిప్పింగ్, స్కేటింగ్, రోప్ వాకింగ్ వంటి స్థూల నైపుణ్యాలు నేర్చుకుంటారు.
- ఈ దశ పిల్లలు సాహస ప్రియులు కాబట్టి ఎటువంటి కృత్యమైనా చేయగలరు.

**బి) మానసిక వికాసం:**

- మానసిక వికాసం వేగంగా జరిగే దశ
- పరిశీలన, ఆలోచన, వివేచన, దృష్టి కేంద్రీకరణ, గ్రహణ శక్తి, ప్రత్యక్ష శక్తులు పిల్లల్లో పెరుగుతాయి. కానీ ఇవి మూర్త రూపం లోనే ఉంటాయి.

**సి) ఉద్వేగ వికాసం**

- ఈ దశలో ఉద్వేగాలు శిశువుల్లో ధారాపాతంగా వస్తాయి.
- పిల్లల్లో అసమతుల్యత వల్ల ఉద్వేగాలు తొందరగా ఉత్పన్నమవుతాయి.
- అసూయ, ఈర్ష్య ప్రారంభమవుతుంది.
- ఈ దశలో ఉద్వేగాలు తీవ్రంగా తరచుగా వస్తుంటాయి.
- సహోదర స్పర్థ ఉంటుంది. వీరితో వ్యవహరించడం కష్టం.
- లింగపరంగా పిల్లల ఉద్వేగ ప్రకటనలో భేదాలు ప్రారంభమవుతాయి.

**డి) సాంఘిక వికాసం**

- సాంఘిక వికాసానికి పునాదిని ఏర్పరిచే దశ
- ఈ దశలో కనిపించే క్రీడలు- సమాంతర క్రీడ, సంసర్గ సహకార క్రీడ

**సమాంతర క్రీడ**

- ఇది 2–3 సంవత్సరాల మధ్య ఉంటుంది.
- పిల్లలు ఇతరులు చేసే పనులను అనుకరిస్తారు. ఇతరులు ఆడే విధంగా ఆడటానికి ప్రయత్నిస్తారు. ఆట వస్తువులు ఒకరివి ఒకరు ఇచ్చిపుచ్చుకోవడం జరగదు.

**ఉదా:** వీడియో గేమ్స్ వగైరా

- సమాంతర క్రీడను పిల్లలను వారి స్నేహితులతో జరిపే మొదటి సాంఘిక కృత్యంగా పేర్కొనవచ్చు.
  సంసర్గ/ సహకార క్రీడ

**సంసర్గ/ సహకార క్రీడ**

- ఇది 3–4 సం.ల మధ్య ఉంటుంది.
- పిల్లలు తమ ఆట వస్తువులను ఇతరులకు ఇవ్వడం, ఇతరుల వస్తువులను తాము తీసుకోవడం జరుగుతుంది.
- ఒకరిని ఒకరు అనుసరించుకొని కొంత సాంఘిక పరిపక్వతను సహకార భావం పెంపొందించుకుంటారు.
- ఈ దశ పూర్తయ్యే నాటికి పిల్లల్లో నాయకత్వ లక్షణాలు కూడా ప్రారంభమవుతాయి.
- అనుకరణ, సహకారం, జాలి, సానుభూతి, సాంఘిక ఆమోదం, పంచుకోవడం, బంధం వంటి సాంఘిక ప్రవర్తనా నమూనాలు వ్యక్త పరుస్తారు.

**ఇ) నైతిక వికాసం:**

- శిశువు ఒక పని తప్పా? ఒప్పా? అనేది ఆ పని ఫలితం ఆధారంగానే గుర్తిస్తారు.
- శిక్షించేపని తప్పుగాను, బహుమతి పొందే పనిని ఒప్పుగాను భావిస్తారు.
- ఈ దశ ప్రారంభంలో అవిధేయత, చివరలో విధేయత ఏర్పడుతుంది.
- మాంటిస్సోరి, కిండర్ గార్డెన్ వంటి పాఠశాలలు ఈ దశను సమర్థిస్తాయి.

**ఎఫ్) భాషా వికాసం**

- ఈ దశలో నామవాచకం, క్రియ వంటి భాషా భాగాలను ఉపయోగించి 6–8 పదాలున్న వాక్యాలను ఉపయోగిస్తారు.
- పిల్లల అహం కేంద్రీకృతంగా ఉండటం వల్ల ఈ దశ ప్రారంభంలో తమ విషయాలే మాట్లాడతారు. ఈ దశ చివరికి ఇతరుల గురించి మాట్లాడతారు.
- ఈ దశలో ఎక్కువగా మాట్లాడతారు కాబట్టే ఈ దశను వాగుడుకాయ దశ అంటారు.

### ఉత్తర బాల్యదశ

- ఈ దశ 6–10/12 సం.ల వరకు ఉంటుంది.
- ఈ దశను పాఠశాల దశ/ గ్యాంగ్ దశ
- ఆటపాటల దశ
- అనుకరణ దశ
- బడాయిలు చెప్పే దశ
- ఉద్వేగ కేథార్సిస్ ప్రదర్శించే దశ అంటారు.

**ఎ) శారీరక వికాసం**

- ఈ దశలో శారీరక వికాసం తక్కువ వేగంగా ఉంటుంది. కండరాల కణజాలం కంటే కొవ్వు కణజాలం వేగంగా పెరుగుతుంది.
- ఈ దశ చివరి నాటికి 20 పాలదంతాలు ఊడిపోయి వాటి స్థానంలో 32 శాశ్వత దంతాల్లో 16 దంతాలు వస్తాయి.
- 8 సం,లకు 10–11, 10–సం.లకు 14–16 శాశ్వత దంతాలు వస్తాయి.
- ఈ దశలో శిశువు పూర్తి వయోజనుడిలా కనిపిస్తాడు. మగ పిల్లల కంటే ఆడపిల్లలు ముందుగా యవ్వనారంభ దశలోకి ప్రవేశిస్తారు.
- సంఘ సంస్కృతిని అనుసరించి ఆటల్లో లింగభేదాలు కనిపిస్తాయి.
- అమ్మాయిలు–సూక్ష్మ కండరాలను, అబ్బాయిలు స్థూల కండరాలను ఉపయోగించి కింది 4 రకాల నైపుణ్యాల్లో అభివృద్ధి కనబర్చుతారు.

1) స్వయం పోషక కౌశలాలు –స్నానం చేయడం, బట్టలు వేసుకోవడం, అన్నం తినడం మొదలైనవి.
2) పాఠశాల కౌశలాలు – చదవడం, రాయడం, అవగాహన చేసుకోవడం మొదలైనవి.
3) సాంఘిక కౌశలాలు– తల్లిదండ్రులకు సహాయ పడటం, ఇంటిని శుభ్రపరచడం మొదలైనవి.
4) భాషా కౌశలాలు – వెక్కిరించడం, కథలు చెప్పడం, బడాయిలు చెప్పడం మొదలైనవి.

**బి) మానసిక వికాసం:**

- మూర్త భావనలతోపాటు కాలం, దూరం, దిక్కులు, మూలలు, నీతి, న్యాయం, నిజాయితీ వంటి అమూర్త భావనలను అర్థం చేసుకుంటారు.
- గణిత చతుర్విధ ప్రక్రియలను (+, –, x, ÷) చేయగలుగుతారు.

**సి) ఉద్వేగ వికాసం**

- పూర్వ బాల్యదశతో పోలిస్తే ఉద్వేగ పరంగా నెమ్మదిగా ఉండే దశ
- ఈ దశలో కనిపించే ప్రత్యేకమైన అంశం– ఉద్వేగ కేథార్సిస్
- ఒక వ్యక్తి తనను తాను ఉద్వేగ ఒత్తిడి నుంచి కాపాడుకోవడానికి చేసే పనే ఉద్వేగ కేథార్సిస్

**ఉదా:** ఆటలు ఆడటం, సినిమాకి వెళ్లడం.

- యత్నదోష పద్ధతి ద్వారా శిశువులు ఉద్వేగాలను అదుపులో ఉంచుకుంటారు.
- ఉద్వేగాలను ప్రకటించడంలో స్వీయ క్రమబద్ధతను పాటిస్తారు.
- ఈ దశ చివరిలో ఉద్వేగాలు నెమ్మదించి తిరిగి యవ్వనారంభ దశ ప్రారంభమైనపుడు ఎక్కువ అవుతాయి.

**డి) సాంఘిక వికాసం**

- ఈ దశను ముఠా దశ అంటారు.
- ముఠాలో ఒకే లింగానికి చెందిన సభ్యులు ఉంటారు.
- శిశువు జీవితంలో అత్యంత సంతోషకరమైన దశ
- ఈ దశలో అనుకరణ అధికంగా ఉంటుంది.
- ఉత్తర బాల్యదశ జననేంద్రియాల పరిపక్వతతో అంతమవుతుంది.
- సాంఘిక మితిని అర్థం చేసుకోగలరు. అంటే సమూహంలో తమ స్థానాన్ని అర్థం చేసుకోగలరు. గుర్తించగలరు.

**ఇ) నైతిక వికాసం**

- ఈ దశలో నైతిక విలువలు వృద్ధి చెంది, నైతిక భావనలు క్రమంగా సాధారణీకరించబడతాయి.
- తప్పు, ఒప్పులను సంఘటన/ సందర్భం ఆధారంగా నిర్ణయిస్తారు.
- తప్పు, ఒప్పులను సంఘటన సందర్భం ఆధారంగా నిర్ణయిస్తారు.
- ఆత్మభావన ఏర్పడటం వల్ల పిల్లలు తప్పు చేసినప్పుడు సిగ్గు, తప్పు చేశామనే భావన ఏర్పడుతుంది.
- ఈ దశ చివరికి, ఇంటి దగ్గర బడిలో చిన్న చిన్న నేరాలు దొంగతనాలు మానుకుంటారు.

**ఎఫ్) భాషా వికాసం**

- ఈ దశలో భాషాభివృద్ధికి ముఖ్యంగా 4 ఆధారాలు ఉంటాయి. అవి
  1) తల్లిదండ్రులు
  2) రేడియో, టీవీ వంటి ప్రసార సాధనాలు
  3) చదవడం
  4) పాఠశాల
- అవసరానికి తగినట్లుగా మాట్లాడటం అలవాటు చేసుకుంటారు.
- సొంత గొప్పలు, బడాయిలు చెప్పుకోవడం, ఇతరులను వెక్కిరించడం, ఇతరులను విమర్శించడం వంటివి ఈ దశలో చేస్తారు.

### యవ్వనారంభ దశ

- ఈ దశ కాలం 10/12–13/14 సం.లు
- Puberty అనే ఆంగ్ల పదం Pubertas అనే లాటిన్ పదం నుంచి ఉద్భవించింది.
- దీని అర్థం Age of Manhood (పురుషత్వపు వయస్సు)
- వ్యక్తి అలైంగిక నుంచి లైంగిక జీవిగా మారే దశ.
- లైంగిక భాగాలు పరిపక్వత చెంది పునరుత్పత్తి సామర్థ్యాన్ని చేరుకొనే దశ.
- ఇది శారీరక, మనో వైజ్ఞానిక మార్పులతో కూడినది
- రూత్ ప్రకారం లైంగిక వ్యవస్థలో పరిపక్వతకు సంబంధించి పునరుత్పత్తి సామర్థ్యం పొందుతారు.

**యవ్వనారంభ దశ లక్షణాలు**

- ఉత్తర బాల్య దశలోని చివరి సం.లు కౌమార దశలో ప్రారంభ సం,లను కలుపుకోవడం వల్ల ఈ దశను అతి వ్యాప్త దశ అంటారు.
- ఈ దశ కాలం చిన్నదైనప్పటికీ తక్కువ సమయంలో ఎక్కువ మార్పులు జరుగుతాయి.

**ఎ) పూర్వ యవ్వనారంభ దశ**

- గౌణ లైంగిక లక్షణాలు కనిపించడం ప్రారంభమవుతుంది.
- పునరుత్పాదక వ్యవస్థ పూర్తిగా పరిపక్వత చెందదు.

**బి) యవ్వనారంభ దశ**

- లైంగిక పరిపక్వత వల్ల ఆడపిల్లలో రుతుస్రావం మగపిల్లల్లో రాత్రివేళల్లో వీర్యస్కలనం ప్రారంభమవుతుంది.
- గౌణ లైంగిక లక్షణాలు ఇంకా అభివృద్ధి చెందే దశలోనే ఉంటాయి.
- ఉత్తర యవ్వనారంభ దశ
- లైంగిక భాగాలు పరిపక్వత చెంది, గౌణ లైంగిక లక్షణాలు బాగా అభివృద్ధి చెంది పనిచేయడం ప్రారంభిస్తాయి.
- ఇది బాల్య దశను కౌమారదశతో కలిపేదశ
- వ్యక్తి జీవితంలో అతి వేగవంతమైన పెరుగుదల, శిశువు జనన పూర్వదశలో, యవ్వనారంభ దశలో జరుగుతుంది.
- ఈ దశ అందరిలో ఒకే వయస్సులో ప్రారంభం కాదు. దీనిలో వైయక్తిక భేదాలుంటాయి.
- లైంగిక పరిపక్వత పూర్తికాగానే ఈ దశ అంతమవుతుంది.
- పిల్లల పెరుగుదలలో భాగంగా అన్ని దశల్లో కంటే ఎక్కువ దుఃఖాన్ని అనుభవించే దశ.
- ఈ దశలో నడక తీరు మారి సిగ్గు, బిడియం ఇస్తుంది. ఈ దశలో తీవ్రమైన మానసిక ఒత్తిడి ఉంటుంది.
- ఈ దశలో నిద్రలేమి, రక్తహీనత మొదలైన లక్షణాలు కనిపిస్తాయి.

**కౌమార దశ**

- కౌమారదశను ఆంగ్లంలో Adolescence అని అంటారు.
- Adolescence అనే ఆంగ్ల పదం Adolescere అనే Latin పదం నుంచి ఉద్భవించింది.
- Latin భాషలో Adolescere అంటే "To Grow into Maturity (పరిపక్వత చెందడం/ పరిపక్వ దశకు రావడం)
- ఈ దశలోని వారినే Adolescent అంటారు.

ఈ దశని 1) టీనేజ్‌దశ
2) సందిగ్ధ దశ
3) ఒత్తిడి, ఒడిదుడుకుల దశ
4) పునరుత్పత్తి దశ
5) యవ్వనావిర్భావ దశ
6) సమస్యలతో కూడిన దశ
7) కిశోరప్రాయ దశ
8) గుర్తింపు కోరుకొనే దశ
11) పగటి కలలు కనే దశ
12) భిన్న లింగవర్గీయుల పట్ల ఆకర్షణ దశ అని అంటారు.


శివపల్లి
సైకాలజీ ఫ్యాకల్టీ
టీఎస్, ఏపీ
ఏకేఆర్ స్టడీ సర్కిల్

విద్య, ఉద్యోగ సమాచారం

### ప్రాజెక్ట్ అసోసియేట్లు

**పుణెలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ట్రాఫికల్ మెటియోరాలజీ (ఐఐటీఎం)లో కాంట్రాక్టు ప్రాతిపదికన కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 65
- **పోస్టులు:** ప్రాజెక్ట్ సైంటిస్ట్, ప్రాజెక్ట్ అసోసియేట్, రీసెర్చ్ అసోసియేట్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూన్ 18
- **వెబ్‌సైట్:** https://www.tropmet.res.in

### షిప్‌యార్డ్‌లో...

**కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్‌లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 15
- **పోస్టులు:** జనరల్ వర్కర్ (క్యాంటీన్)
- **అర్హతలు**, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** మే 22
- **వెబ్‌సైట్:** https://cochinshipyard.in/

### ఐఐసీడీలో...

**ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్రాఫ్ట్స్ & డిజైన్ (ఐఐసీడీ)లో ప్రవేశాల కోసం ప్రకటన విడుదలైంది.**

- **కోర్సులు:** బీ డిజైన్, ఎం డిజైన్, ఎం వొకేషనల్
- **స్పెషలైజేషన్లు:** హార్డ్ మెటీరియల్ డిజైన్స్, సాఫ్ట్ మెటీరియల్ డిజైన్స్, క్రాఫ్ట్స్ కమ్యూనికేషన్స్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** మే 28
- **వెబ్‌సైట్:** www.iicd.ac.in

**పోటీ పరీక్షల ప్రత్యేకం**
డీఎస్సీ : పీఐఈ
గ్రూప్స్ : జనరల్ స్టడీస్

# భారత్‌లో విపత్తుల నిర్వహణను నియంత్రించేది?

**1. 2011 జనాభా లెక్కల ప్రకారం భారత్ నుంచి వలస వెళ్లిన వారు?**
ఎ) 30.1 కోట్లు బి) 30.3 కోట్లు
సి) 30.5 కోట్లు డి) 30.7 కోట్లు

**2. భారత్‌లో ఒక రాష్ట్రం నుంచి మరొక రాష్ట్రానికి వలస వెళ్లిన వారి శాతం?**
ఎ) 13 బి) 23 సి) 33 డి) 43

**3. ఇతర దేశాల నుంచి భారత్‌కు వలస వచ్చిన వారి శాతం?**
ఎ) 13 బి) 23 సి) 33 డి) 43

**4. 2001–2011 మధ్యకాలంలో పట్టణ జనాభా?**
ఎ) 9.0 కోట్లు బి) 9.1 కోట్లు
సి) 9.2 కోట్లు డి) 9.3 కోట్లు

**5. మహారాష్ట్రలో మొత్తం సహకార చక్కెర కర్మాగారాలు?**
ఎ) 386 బి) 286
సి) 186 డి) 86

**6. మహారాష్ట్రలో చెరుకు కార్మికుల నివాసాలు?**
ఎ) టైర్ బి) గాడీ
సి) కోపీ డి) టోపీ

**7. పశ్చిమబెంగాల్‌లో వరికోతకు ప్రజలు వలస వెళ్లే జిల్లా?**
ఎ) వర్ధమాన్ బి) బర్ధమాన్
సి) బుర్గావ్ డి) ముల్తాన్

**8. అసోంలోని తోటల్లో పనిచేసేవారు?**
ఎ) ముండా బి) సంతాల్
సి) సవర డి) నీగ్రో

**9. గాడీ అనే కేంద్ర నివాస ప్రాంతాల్లో కోపీల సంఖ్య?**
ఎ) 50–100 బి) 150–100
సి) 200–100 డి) 200–500

**10. కాఫీ తోటలకు ప్రసిద్ధి చెందిన ప్రాంతం?**



ఎ) మేఘాలయా బి) విశాఖపట్నం
సి) కర్ణాటక డి) అసోం

**11. జాతీయ కమిషన్ ప్రకారం బీసీ కార్మికుల శాతం?**
ఎ) 19 బి ) 23 సి) 40 డి) 18

**12. భారతదేశ వలసల చట్టం?**
ఎ) 1970 బి) 1983
సి) 1990 డి) 1980

**13. కోయనా ఆనకట్ట ఏ రాష్ట్రంలో ఉంది?**
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కేరళ
సి) కర్ణాటక డి) మహారాష్ట్ర

**14. సంతాల్ అనే గిరిజన జాతి ఉన్న రాష్ట్రం?**
ఎ) ఒడిశా బి) అసోం
సి) మహారాష్ట్ర డి) కర్ణాటక

**15. పంచదార పట్టి విస్తరించిన ప్రాంతాలు?**
ఎ) సూరత్ బి) బెల్గాం
సి) సూరత్–బెల్గాం డి) మహారాష్ట్ర

**16. భారత్‌లో 1961–71 మధ్య పెరిగిన పట్టణ ప్రాంతాల జనాభా?**
ఎ) 1 కోటి బి) 2 కోట్లు
సి) 3 కోట్లు డి) 4 కోట్లు

**17. 2001 –11 మధ్యకాలంలో పట్టణాల్లో సహజంగా పెరిగిన జనాభా శాతం?**
ఎ) 44 శాతం బి) 32 శాతం
సి) 24 శాతం డి) 45 శాతం

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1–డి | 2–ఎ | 3–బి | 4–బి |
| 5–సి | 6–సి | 7–బి | 8–సి |
| 9–ఎ | 10–సి | 11–సి | 12–బి |
| 13–డి | 14–ఎ | 15–సి | 16–సి |
| 17–సి | | | |

**డీఎస్సీ ప్రత్యేకం**
**జాగ్రఫీ**

**1. భూమిపై వాస్తవ దూరాలను చూసేటప్పుడు దేన్ని ఉపయోగిస్తారు?**
ఎ) పటం బి) చిత్తుపటం
సి) స్కేలు డి) దిక్కులు

**2. సంప్రదాయ చిహ్నాలు?**
ఎ) సాధారణ చిహ్నాలు
బి) ప్రత్యేక చిహ్నాలు
సి) భౌగోళిక చిహ్నాలు
డి) దిక్కులను సూచించే చిహ్నాలు

**3. భారతదేశాన్ని చేరుకోవాలని కొలంబస్ ఎప్పుడు ప్రయాణం ప్రారంభించాడు?**
1) 1491 2) 1492
3) 1493 4) 1494

**4. ఒక స్థానం నుంచి సాపేక్షంగా చెప్పే అంశం?**
ఎ) స్కేలు బి) మాన చిత్రం
సి) దిక్కులు డి) చిత్తుపటం

**5. బాణం గుర్తును పైకి సూచించే గుర్తు?**
1) ఉత్తరం 2) దక్షిణం
3) తూర్పు 4) పడమర

**6. ఒక ప్రదేశం సముద్ర తీరంపై ఉందా, పర్వతంపై ఉందా, ఎడారిపై ఉందా అని తెలిపే చిత్రం?**
ఎ) మాన చిత్రం బి) చిత్తు చిత్రం
సి) రాజకీయ చిత్రం డి) స్కేలు

**7. మ్యాపుల తయారీ గురించి తెలియజేసే శాస్త్రం?**
ఎ) కార్ఫోగ్రఫీ బి) కార్టోగ్రఫీ
సి) లెక్సికో గ్రఫీ డి) లాక్తో గ్రఫీ

**8. కింది వాటిలో సరికాని జత?**
1) స్కేలు – మాన చిత్రం
2) దిక్కులు – మాన చిత్రం
3) చిహ్నాలు – మాన చిత్రం
4) ఊహాజనిత రూపం – మాన చిత్రం
ఎ) 1, 2 బి) 2, 3
సి) 3, 4 డి) 4 మాత్రమే

**9. తూర్పు దిక్కుకు అభిముఖంగా నిలబడి ఉంటే**
1) కుడివైపునకు ఉండేవన్ని ఉత్తరం
2) కుడివైపునకు ఉండేవన్ని దక్షిణం
3) వెనుకవైపు ఉండేవన్నీ పడమర
ఎ) 1 మాత్రమే బి) 2, 3,
సి) బి, సి డి) ఎ, బి

**10. దిక్కులు మూలలు పరంగా సరైనది?**
1) తూర్పు – ఉత్తరం– ఆగ్నేయం
2) తూర్పు –దక్షిణం–ఈశాన్యం
3) దక్షిణం– పడమర– వాయవ్యం
4) ఉత్తరం – తూర్పు – ఈశాన్యం
ఎ) 1 బి) 2, 3
సి) 1, 3 డి) 4 మాత్రమే

**11. మంజీరానది ప్రవాహమార్గాన్ని పటంలో చూపించడానికి ఉపయోగించేది?**
ఎ) బిందువు గుర్తు
బి) రేఖాగుర్తు
సి) ప్రదేశం గుర్తు
డి) సమతల రేఖలు

**12. దిక్కులు దూరం తెలపని చిత్రం?**
ఎ) మాన చిత్రం
బి) రాజకీయ పటం
సి) చిత్తు చిత్రం డి) భౌతిక పటం

**13. రంగుల ద్వారా వివిధ రకాల ప్రాంతాలను రకరకాల భూస్వరూపాలను వాటి ఎత్తులను చూపే పటం?**
ఎ) రాజకీయ పటం
బి) చారిత్రక పటం
సి) సమతల పటం
డి) భౌతిక పటం

**14. సమానమైన ఎత్తుగల ప్రాంతాలను కలుపుతూ గీసే రేఖలు?**
ఎ) భౌతిక పటాలు
బి) కాంటూర్ రేఖలు
సి) సమయరేఖలు

**16. ఎంఎస్ఎల్‌ను విస్తరించండి?**
ఎ) Main Sea level
బి) Minimum Sea level
సి) Maximum
డి) Mean Sea level

**17. రంగారెడ్డి లేదా సంగారెడ్డి జిల్లాల సరిహద్దును వేర్వేరు రంగులు డిజైన్లతో పటంలో చూపేవి?**
ఎ) బిందువు గుర్తులు
బి) రేఖా గుర్తులు
సి) ప్రాంత గుర్తులు
డి) బొమ్మల గుర్తులు

**18. కింది వాటిలో సరికానిది?**
ఎ) ఊళ్లను, రాజధానులను బిందువులతో చూపుతారు
బి) సరిహద్దులు, నదులను రేఖలతో చూపుతారు
సి) రైలు మార్గాన్ని ట్రాక్ గుర్తుతో చూపుతారు
డి) ఒక ప్రదేశపు ఎత్తు పల్లాలను రేఖా గుర్తుతో చూపిస్తారు

**19. సమతల రేఖలకు సంబంధించింది?**
1) భూస్వరూపం బట్టి ఇవి వంకర టింకరగా ఉంటాయి
2) ఒకదాన్ని ఒకటి ఖండించుకుంటాయి
3) భూమి వాలు ఎక్కువగా ఉన్నప్పుడు రేఖలు దగ్గరగా ఉంటాయి
4) భూమి వాలు తక్కువగా ఉన్నప్పుడు రేఖలు దూరంగా ఉంటాయి
ఎ) 1, 2, 3 బి) 2, 3, 4
సి) 1, 3, 4 డి) 1, 2, 4

**20. కింది వాటిలో సరికానిది?**
ఎ) పీఠభూమి – భౌతిక పటం
బి) గోదావరి – రేఖాగుర్తు
సి) మొఘల్ సామ్రాజ్యం – రాజకీయ పటం
డి) బాణం గుర్తు – ఉత్తరం

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1–సి | 2–ఎ | 3–బి | 4–సి |
| 5–ఎ | 6–ఎ | 7–బి | 8–డి |
| 9–డి | 10–డి | 11–బి | 12–సి |
| 13–డి | 14–బి | 15–సి | 16–డి |
| 17–సి | 18–డి | 19–సి | 20–బి |

**1. ప్రకృతి, మానవ చర్యల వల్ల ఆకస్మికంగా సంభవించే చర్య?**
ఎ) విపత్తు బి) ప్రమాదం
సి) అగ్ని ప్రమాదం
డి) అంటు వ్యాధులు

**2. DISASTER అనేది ఏ భాషా పదం నుంచి ఉద్భవించింది?**
ఎ) ఆంగ్లం బి) ఫ్రెంచ్
సి) ఇటాలియన్ డి) గ్రీకు

**3. భారత్‌లో విపత్తుల నిర్వహణను నియంత్రించేది?**
ఎ) ఆర్థిక శాఖ బి) విదేశాంగ శాఖ
సి) హోంశాఖ డి) వ్యవసాయ శాఖ

**4. కేంద్రస్థాయిలో విపత్తుల నిర్వహణకు అధ్యక్షత వహించేది?**



ఎ) మేయర్ బి) కలెక్టర్
సి) ముఖ్యమంత్రి డి) ప్రధానమంత్రి

**5. విపత్తుల నిర్వహణ చట్టం ఎప్పటి నుంచి అమలు చేశారు?**
ఎ) 2001 బి) 2003
సి) 2005 డి) 2006

**6. భూకంపాలు ఎలాంటి విపత్తు?**
ఎ) జలసంబంధిత విపత్తు
బి) వాతావరణ విపత్తు
సి) భౌగోళిక విపత్తు
డి) జీవ విపత్తు

**7. అల్ప తరహా విపత్తులో ప్రాణ, ప్రాంత నష్టం ఎంతగా పరిగణిస్తారు?**
ఎ) 1–10 మంది, 1 చ.కి.మీ.
బి) 1–10 మంది, 1 –10 చ.కి.మీ.
సి) 1–10 మంది, 1 –100 చ.కి.మీ.
డి) 1–10 మంది, 1–1000 చ.కి.మీ.

**8. భారత్‌లో వరదలకు ప్రసిద్ధి చెందిన మైదానాలు?**
ఎ) గంగా, ఇండస్
బి) గంగా, యమున
సి) గంగా, సింధు
డి) గంగా, బ్రహ్మపుత్ర

**9. విపత్తు నిర్వహణ దశల్లో నాలుగోది?**
ఎ) విపత్తు సంభవించింది
బి) అత్యవసర స్పందన, సహాయం
సి) సంసిద్ధత
డి) పునరావాసం, పునర్నిర్మాణం

**10. రాజధాని ఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలు తప్పిన సంవత్సరం?**
ఎ) 2001 బి) 2002
సి) 2003 డి) 2004

**11. సునామి అనేది ఏ భాషా పదం?**
ఎ) జర్మనీ బి) జార్జియా
సి) నిప్పన్ డి) జమైకా

**12. సగటు వర్షపాతం కంటే 19 శాతం ఎక్కువ నుంచి 19 శాతం తక్కువ వరకు ఉన్నది?**
ఎ) బాగా తక్కువ వర్షపాతం
బి) తక్కువ వర్షపాతం
సి) సాధారణ వర్షపాతం
డి) అధిక వర్షపాతం

**13. జతపరచండి?**
1) 200 లీటర్ల కంటే తక్కువ — ఎ) నీటి విలన్
2) 201–400 లీటర్లు — బి) నీటి పొదుపరి
3) 401–600 లీటర్లు — సి) పర్యావరణ హీరో
4) 600 లీటర్ల కంటే ఎక్కువ — డి) నీటి ఖర్చుదారు
ఎ) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
బి) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
సి) 1–డి, 2–సి, 3–ఎ, 4–బి
డి) 1–సి, 2–బి, 3–డి, 4–ఎ

**14. కింది వాటిని జతపరచండి?**
1) భోపాల్ గ్యాస్ దుర్ఘటన — ఎ) 1984
2) ఢిల్లీలో ఉపహార్ సినిమా థియేటర్ అగ్ని ప్రమాదం — బి) 1997
3) కుంభకోణం పాఠశాలలో అగ్ని ప్రమాదం — సి) 2003
4) జైపూర్‌లో వరుస పేలుళ్లు — డి) 2008
ఎ) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
బి) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
సి) 1–సి, 2–డి, 3–ఎ, 4–బి
డి) 1–బి, 2–ఎ, 3–డి, 4–సి

**15. ప్రపంచ రోడ్డు ప్రమాదాల్లో భారతదేశంలో రోడ్డు ప్రమాదాల శాతం?**
ఎ) 13 శాతం బి) 15 శాతం
సి) 12 శాతం డి) 11 శాతం

సమాధానాలు

| | | | |
|---|---|---|---|
| 1–ఎ | 2–బి | 3–సి | 4–డి |
| 5–సి | 6–సి | 7–ఎ | 8–డి |
| 9–సి | 10–బి | 11–సి | 12–సి |
| 13–డి | 14–ఎ | 15–ఎ | |

మస్తాన్ ఖాన్
విషయ నిపుణులు
ఏకేఆర్ స్టడీసర్కిల్
వికారాబాద్